

సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# విశాఖలో తెదేపా రక్తనిధి

## జిల్లా పార్టీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు బాబు

విశాఖపట్నం : ఎన్టీఆర్ ట్రస్టు భవన్ ఆధ్వర్యంలో నడుస్తున్న రక్తనిధి (బ్లడ్‌బ్యాంక్) శాఖను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు తెలుగుదేశం అధినేత ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్, గుంటూరు నగరాల్లో ఈ శాఖలు పని చేస్తున్నాయని తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. కార్యకర్తలు కూడా రక్తదాన కార్యక్రమాలను ప్రోత్సహించాలని, పేద రోగులకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రాక్‌డేల్ లేవుట్‌లో రెండు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నగర తెదేపా కార్యాలయం నిర్మాణం, నమూనా భేషుగ్గా ఉన్నాయని చంద్రబాబు కితాబిచ్చారు. పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారిగా ఆయన గురువారం వచ్చారు. పచ్చికబయళ్లు, ఆహ్లాదకరమైన వాతావరణం, సమావేశ మందిరం, కార్యకర్తలు, నాయకులు వచ్చి కూర్చొనేందుకు వీలుగా ఉండటం వంటివన్నీ దేశం అధినేతను ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి వాతావరణంలో పార్టీ కార్యాలయం లేదని, దీన్ని తీర్చిదిద్దిన నేతలు, శ్రేణులను ప్రశంసించారు. సువిశాల విస్తీర్ణం ఉన్నప్పటికీ కొద్దిపాటి స్థలంలోనే భవనాన్ని నిర్మించి, మిగతా జాగాను ఖాళీగా ఉంచడంతో పాటు అందంగా తీర్చిదిద్దారని అభినందించారు. నిర్వహణ

(మిగతా 2లో)